క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మోత్కూరు : మోత్కూరు విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ ప్రభాకర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంతో పాటు ఆరెగూడెం, కొండగడప గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత



గుత్తా సుఖేందర్ ఆహ్వాన పత్రిక ఇస్తున్న మోతె పిచ్చిరెడ్డి, నాయకులు

ఆత్మకూరు(ఎం): మహా శివరాత్రిని పురస్కరించుకుని మండలంలోని కూరెల్లలో గల త్రికూటాలయంలో జరగనున్న ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆలయ పునర్నిర్మాణ దాత మోతె పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులు బుధవారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని కలిసి అందజేశారు. ఈ నెల 25 నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు జరుగనున్నట్లు తెలిపారు. ఆహ్వాన పత్రిక అందచేసిన వారిలో గ్రామస్తులు భాషబోయిన పాపయ్య, భాషబోయిన సత్యనారాయణ, కూరెల్ల మత్స్యగిరి, సూదగాని లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

భువనగిరిటౌన్ : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహా అన్నారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్‌లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు , జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య , జూకంటి పౌల్ , జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి , బోయ యాదయ్య , కొండపురం యాదగిరి , మానె సాలయ్య , రాపోతు పద్మ , జాలపు లక్ష్మి , చిక్కిల్ల ఉపేంద్ర పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డీవైఎఫ్ఐ రాష్ట్రకమిటీ సభ్యుడు నాగటి ఉపేందర్ కోరారు. బుధవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని, రోగులకు తాగు నీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునుకుంట్ల లెనిన్, పోగుల ఉపేందర్, బొడిగె వెంకటేష్, రాము, వాకిటి శ్రీను, రాసాల రమేష్ పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్‌పీఎఫ్, హోంగార్డు, ఆలయ సిబ్బందికి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై బుధవారం అవగాహన కల్పించారు. భక్తులకు గుండె నొప్పి వస్తే సీపీఆర్ ఎలా చేయాలనే అంశాన్ని వివరించారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఫైర్ మాక్ డ్రిల్‌ను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎస్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ శేషగిరిరావు, డా క్టర్లు విజయ్, హరీష్, ఈశ్వర్, డీఎఫ్‌ఓ మధుసూదన్ రావు పాల్గొన్నారు.

డీఎస్సీ రాసిన 17ఏళ్లకు ఉద్యోగం



రామచంద్రంకు నియామకపత్రం అందజేస్తున్న డీఈఓ

రాజాపేట: డీఎస్సీ రాసిన 17 సంవత్సరాలకు ఉద్యోగ నియామకపత్రం అందుకున్నాడు రాజాపేట మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన ఇండ్ల రామచంద్రం. ఈయన బీఈడీ పూర్తిచేసి 2008లో డీఎస్సీ రాసాడు. ఏడాది తరువాత పరీక్ష ఫలితాలు వెల్లడయ్యాయి. కాగా.. జీఓ 28 రావడంతో అప్పుడు బీఈడీ వారిని ఉద్యోగాల్లోకి తీసుకోలేదు. ఈక్రమంలో 2011లో ఆర్టీసీ కండెక్టర్ ఉద్యోగం సాధించాడు. అయితే బీఈడీ పూర్తి చేసి డీఎస్సీ రాసిన వారు సమ్మెలు, పోరాటాలు చేశారు. ప్రస్తుతానికి వారిని కాంట్రాక్ట్ బేస్డ్ కింద ఉద్యోగాల్లోకి తీసుకోవడంతో రామచంద్రం బుధవారం నియామకపత్రం అందుకున్నాడు.

పూర్తికావొచ్చిన బ్రిడ్జి పనులు

- రేణికుంట – బేగంపేట మధ్య రూ.9.50కోట్లతో నిర్మిస్తున్న వంతెన
- త్వరలో అందుబాటులోకి రానున్న బ్రిడ్జి

రాజాపేట : మండలంలోని రేణికుంట– బేగంపేట గ్రామాల మధ్య ఉన్న వాగుపై చేపట్టిన వంతెన నిర్మాణ పనులు పూర్తికావొచ్చాయి. ఈ రెండు గ్రామాల మధ్య ఉన్న వాగుపై గతంలో ఉన్న లో లెవల్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారడంతో ఈ గ్రామాల మధ్య రాకపోకలు సాగించడానికి ప్రజలు నానా ఇబ్బందులు పడేవారు. వర్షాకాలం వస్తే చాలు ఈ రహదారిపై ప్రయాణం నరకంగా ఉండేది. వాగు ఉధృతంగా ప్రవహిస్తే ఈ రెండు గ్రామాల ప్రజలు గంధమల్ల, పొట్టిమర్రి గ్రామాల మీదుగా 12 కిలోమీటర్ల మేర అధిక ప్రయాణం చేస్తూ అవస్థలు పడాల్సి వచ్చేది. అయితే ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు గత ప్రభుత్వం ఈ వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 9. 50కోట్లు మంజూరు చేసింది. దీంతో 2023 జూన్ 23 బ్రిడ్జి నిర్మాణ పనులకు అప్పటి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. టెండర్లు పూర్తి చేసుకుని గతేడాది జనవరిలో బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించారు. ప్రస్తుతం బ్రిడ్జి నిర్మాణ పనులు



రేణికుంట - బేగంపేట మధ్య నిర్మిస్తున్న బ్రిడ్జి

తుది దశకు చేరుకున్నాయి. త్వరలోనే బ్రిడ్జి పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తెగిపోయిన రింగ్‌బండ్

రేణికుంట– బేగంపేట గ్రామాల మధ్య ఉన్న వాగుపై వంతెన నిర్మాణ పనుల్లో భాగంగా గతంలో వాగుపై ఉన్న లో లెవల్ బ్రిడ్జిని తొలగించారు. రాకపోకలు సాగించేందుకు వాగులో తాత్కాలిక రింగ్‌బండ్ ఏర్పాటు చేశారు. అయితే ఇటీవల గంధమల్ల నుంచి వస్తున్న గోదావరి జలాల కారణంగా వాగులో ఏర్పాటు చేసిన తాత్కాలిక రోడ్డు తెగిపోయింది. దీంతో బేగంపేట, చల్లూరు, రేణికుంట, రాజాపేట తదితర గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు ప్రవహిస్తున్న వాగులో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అయితే ప్రస్తుతం బ్రిడ్జి నిర్మాణ పనులు తుది దశకు చేరాయి. అయితే వంతెన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయి పూర్తి స్థాయిలో బ్రిడ్జి అందుబాటులోకి వస్తే ఇన్నాళ్లు పడిన కష్టాలు తీరుతాయని ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఇబ్బందులు తొలగుతాయి



రేణికుంట– బేగంపేట గ్రామాల మధ్య ఉన్న వాగుపై చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయి అందుబాటులోకి వస్తే ప్రజల ఇబ్బందులు తొలగుతాయి. వాగు నుంచి ప్రయాణించలేక ప్రజలు, రైతులు, వ్యాపారులు, విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. త్వరితగతి బేగంపేట వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జిని పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నాం.

–లేగల భాస్కర్, బేగంపేట

బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం



బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి

రామన్నపేట : మండలకేంద్రంలోని మల్లన్నగుట్టపై కొలువై ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రిక, వాల్ పోస్టర్‌ను నకిరేకల్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఉత్సవాల జయప్రదం కోసం ప్రతిఒక్కరూ సమన్వయంతో పని చేయాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. కార్యక్రమంలో నార్మాక్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్‌లు గుత్తా నర్సింహారెడ్డి, కొంధ బుచ్చిబాబు, ఉత్సవ కమిటీ చైర్మన్ చల్ల భిక్షం యాదవ్, కమిటీ సభ్యులు కొనతం నాగభూషణం , వలమల్ల మల్లయ్య, పోతగాని భాగ్యమ్మ, నారపాక రాజు, వర్కాల నరేష్, చల్ల నరసింహ, ఆలయ ప్రధాన అర్చకుడు బేతోజు సత్యనారాయణశాస్త్రి, వర్కాల మొగులయ్య, కొండ శేఖర్, దయ్యాల భిక్షమయ్య, నారపాక లక్ష్మన్, బొడిగె రంగయ్య, కొండ మల్లయ్య, చల్ల శ్రీశైలం, బొడ్డుపల్లి లింగస్వామి, కొండ సాయినాద్, చల్ల నరసింహ, బాలరాజు, వినయ్, వెంకటేశం, సైదులు, భిక్షపతి, బ్రహ్మచారి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దివీస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డీపీఎల్ (దివీస్ ప్రీమియం లీగ్) క్రికెట్ పోటీలు కొనసాగాయి. బుధవారం నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి దివీస్ కంపెనీ ప్రతినిధులు బహుమతులు అందజేశారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఆత్మకూరు(ఎం): పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ జి. వాణిశ్రీ అన్నారు. అమ్మకు భరోసా కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కొరటికల్‌లో అంగన్‌వాడీ కేంద్రం-1 పరిధిలో గల గర్భిణి శ్రీరాముల భవాని ఇంటికి వెళ్లి న్యూట్రీషన్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల గర్భిణులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. స్త్రీ, శిశు సంక్షేమం కోసం ఐసీడీఎస్ , ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి దివ్య, ఏఎన్ఎం కృష్ణవేణి, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మికళ పాల్గొన్నారు.



కొరటికల్‌లో గర్భిణికి న్యూట్రిషన్ కిట్ అందజేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

రామన్నపేట : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలని సీపీఎం జిల్లాకార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. బుధవారం జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించక పోవడంతో గ్రామాల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలని కోరారు. ఈ నెల 25న వలిగొండలో జరిగే పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి రాష్ట్రకార్యదర్శి జాన్‌వెస్లీ హాజరవుతారనితెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మేక అశోక్‌రెడ్డి, కల్లూరి మల్లేశం, జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, బల్గూరి అంజయ్య, బోయిని ఆనంద్, కందుల హన్మంత్, కల్లూరి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

వలిగొండ : మండలంలోని గొల్లపెల్లి నిర్మించిన శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు బుధవారం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు బ్రహ్మ శ్రీ కుంభారే మాధవ మహారాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డి , సద్ది సందీప్ రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ గూడూరు శ్రీధర్ రెడ్డి, శ్రీ మత్స్యగిరి ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ముదిరెడ్డి సుధీర్ రెడ్డి, కోమటిరెడ్డి మాధవ రెడ్డి, చిన్నంశెట్టి మధు, గంగాపురం హరిశంకర్, జోగు యాదయ్య, బురుకల కుమార్, వడిశర్ల మల్లేశం, సోలిపురం సాగర్ రెడ్డి, వెంకటపాపిరెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి ఆలయంలో..

బీబీనగర్: మండలంలోని రహీమ్‌ఖాన్‌గూడెం గ్రామంలో వేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శివలింగం పునః ప్రతిష్ఠాపన ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు.ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల్లో నాయకులు బొక్క జైపాల్‌రెడ్డి , పోట్టోళ్ల శ్యామ్‌గౌడ్, గోళి పింగల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రవికుమార్ పలువురు నాయకులు పాల్గొన్నారు.



బీబీనగర్ : శివలింగానికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

చెరువులు, కుంటలు నింపాలి

భువనగిరిటౌన్ :బస్వాపురం రిజర్వాయర్ నుంచి కిందికి వెళ్లే కెనాల్ ద్వారా జిల్లాలోని చెరువులను, కుంటలను నింపాలని మూసీ ప్రక్షాళన, కృష్ణా, గోదావరి జలాల సాధన వేదిక గౌరవాధ్యక్షుడు పిట్టల శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక దుంపల మల్లారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూసీ నీటి శుద్ధి కోసం జిల్లాలో ప్రభుత్వం నిర్మాణం చేస్తానని చెప్పిన ఎస్టీపీల బదులు ఈటీపీలు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక గౌరవ సలహాదారులు ఎండీ జహంగీర్, పి.చిన్నయ్య, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సిరిపంగి స్వామి, కోట రామచంద్రారెడ్డి, కందాడి సత్తిరెడ్డి, నాయకులు గడ్డం వెంకటేష్, ఈర్లపల్లి ముత్యాలు, పైళ్ల యాదిరెడ్డి, చీరిక అలివేలు, చీరిక సంజీవరెడ్డి, పొట్ట శ్రీను, మచ్చ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పిట్టల శ్రీశైలం

సంక్షిప్త సమాచారం

తహసీల్దార్ బదిలీ

రాజాపేట : రాజాపేట తహసీల్దార్ దామోదర్ బదిలీ చేస్తూ బుధవారం కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కాగా డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.

పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికావొద్దు

అడ్డగూడూరు : పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దని సైకియాట్రిస్ట్ ప్రీతిస్వరూప్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు మానసిక ఒత్తిడిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి భరత్ రాథోడ్, ప్రిన్సిపల్ విజినా, సూపర్‌వైజర్ శారద పాల్గొన్నారు.

తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

అడ్డగూడూరు : తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో బుధవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోటమర్తి గ్రామానికి చెందిన గీత కార్మికుడు గూడ దశరథ రోజు మాదిరిగానే తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవ శాత్తు జారి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం సూర్యాపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

రమణేశ్వరంలో ప్రత్యేక పూజలు

భువనగిరి : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని రమణేశ్వరంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారాహి దేవి, శివలింగాల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సిద్ధగురు రమణానంద మహర్షి ఆధ్వర్యంలో అభిషేకాలు చేశారు.

మహాలింగేశ్వర స్వామి ఆలయంలో..

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేటలో మహాలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం కలశ పూజ నిర్వహించారు. ఆలయ గోపురంపై ప్రతిష్ఠించే కలశాన్ని గ్రామానికి చెందిన కర్రె అండాలు జ్ఞాపకార్థం వారి కుమారులు కర్రె మహేష్, కర్రె పరమేష్‌లు అందజేశారు. పూజా కార్యక్రమాల్లో పురోహితులు వ్యేప నరసింహమూర్తులు ఆలయ కమిటీ చైర్మన్ బూరుగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

అడ్డగూడూరు : ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జాతీయ కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండలంలోని చౌళ్లరామరాం గ్రామానికి చెందిన ఉన్నత పాఠశాల విద్యార్థులను బుధవారం పలువురు అభినందించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, ప్రధానోపాధ్యాలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి



యాదగిరిగుట్ట : బైక్ ర్యాలీలో పాల్గొన్న భజరంగ్ దళ్, వీహెచ్‌పీ, బీజేపీ నాయకులు





భువనగిరిలో ఛత్రపతి శివాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు



చౌటుప్పల్ : ర్యాలీలో పాల్గొని మాట్లాడుతున్న కాసం సత్యనారాయణ



రామన్నపేట : శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో హిందూ వాహిని పట్టణశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హిందూ వాహిని ప్రాంత సంఘటన మంత్రి యాదిరెడ్డి, ఆర్ఎస్ఎస్ నల్లగొండ విభాగ్ ప్రచారక్ సత్యం, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి, హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు కదారి శివ, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ చందు, భాను, రావుల మహేష్, పట్టణ అధ్యక్షుడు ఉదరి రాంరాజ్, భరత్, హేమంత్, సాయి పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, బాణోత్ భాస్కర్ నాయక్, దాకురి ప్రకాష్ ,పాశం శివనంద్, వద్దిగాళ్ల రాజు, బర్రె నరేష్, బట్టు మహేందర్, బర్రె బాబు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పట్టణ కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, జిల్లా కార్యదర్శి కాధూరి అచ్చయ్య, మాజీ మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యం మాట్లాడుతూ హిందూ ధర్మం కోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవుల సాయి కిరణ్, బజరంగ్‌దళ్ పట్టణ అధ్యక్షుడు కంసాని హరీష్, దూసరి ప్రవీణ్, నారా భానుచందర్, మహేష్, ఎర్ర ఉపేందర్ రెడ్డి, శివరాత్రి శ్రీశైలం, చంద్రమౌళి, నరేష్‌వ సురేష్, శ్యాం, గణేష్ పాల్గొన్నారు.

శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో శివాజీ మహారాజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గొలనుకొండ ప్రభాకర్, బేతి నిఖిల్, ఆడెపు అరవింద్, రజనీకాంత్, సిద్దు, సాయినాథ్, మణికంఠ, నరేందర్, నాయకులు సీత చక్రపాణి, చిక్క కృష్ణ, డబ్బీకార్ సాహెీస్, మేకల చొక్కారెడ్డి, బస్వలింగం, రవి, శ్రవణ్, శ్రీకాంత్, మల్లేష్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో ఛత్రపతి శివాజీ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంబోజు మహేందర్, కోమటి మత్స్యగిరి, బిల్లపాటి గోవర్దన్‌రెడ్డి, జంగ శ్రీను, చేడె చంద్రయ్య, కూరెళ్ల కుమారస్వామి, చొల్లేటి నరేష్, జిట్ట నరేష్, కోమటి జనార్దన్, ప్రభాకర్, దండ్ల కళ్యాణ్, పల్లపు సాయి, పిట్టల సంపత్, నిలిగొండ సైదులు, బొల్లేపల్లి శ్రవణ్, శ్రీను, చంద్రశేఖర్, అన్నెపు సతీష్, పక్కీరు, సంతు పాల్గొన్నారు.

అనాజీపురంలో..

అనాజీపురంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, మండల అధ్యక్షుడు గూదె మధుసూదన్ యాదవ్, మాజీ జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, మున్సిపల్ మాజీ అధ్యక్షుడు పోచం సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి గుంటి సతీష్, మాజీ ప్రధాన కార్యదర్శి నర్సింగ్ మహేష్, నాయకులు నల్లపోగుల వెంకన్న, కొంపెల్లి గణేష్, కక్కరేణి మల్లేష్, సురేష్, అజయ్, మచ్చగిరి, గణేష్, మల్లేష్, జినుకల దశరథ, సుతారపు వెంకన్న పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యులు వనం అంజయ్య, బండ మధుకర్ రెడ్డి, శానగొండ మల్లికార్జున్, సంతోష్‌కుమార్, దావనూరి అజయ్, బొడిగె వెంకట్, రేపాక లింగస్వామి, బోయపల్లి ప్రవీన్, గన్నెబోయిన మధు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఛత్రపతి జయంతిని ఘనంగా నిర్వహించారు. చల్లూరు గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు బింగి శ్రీను, ఎర్ర గోకుల రాజు, అంకతి భాస్కర్, కటుకం శ్రీనివాస్, వేణు, గణేష్, సిద్దులు, రమేష్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో తుప్పతి మధు, మల్లికార్జున్, శివాజీ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శివాజీ యువజన మండలి అధ్యక్షుడు కోరె మల్లేష్, ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్, రాచమల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని నాగారం, దుప్పెల్లి గ్రామాల్లో బుధవారం ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వట్టిపెల్లి కిరణ్, రాజేశ్వర్, పలుసం వెంకన్న, వట్టిపెల్లి శేఖర్, రాంబాబు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలవ్యాప్తంగా ఛత్రపతి శివాజీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ కార్యాలయంలో శివాజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ వినోద్ నాయక్, సీనియర్ నాయకులు రంగా రామాగౌడ్, ఎలబోయిన రవిశంకర్, బైరగోని మహేష్ గౌడ్, గుండ్ల గోపాల్, బీమరి రాజు, ముక్కెర్ల గణేష్, సాయి కుమార్, గణేష్, రమేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శివాజీ పోరాటపటిమ నేటి తరానికి ఆదర్శం

చౌటుప్పల్ : ఛత్రపతి శివాజీ పోరాటపటిమ నేటి తరానికి ఆదర్శమని ఆర్ఎస్ఎస్ ఉమ్మడి జిల్లా విభాగ్ ప్రచారక్ కాసం సత్యనారాయణ, బీజేపీ జిల్లా కార్యదర్శి ఆలె చిరంజీవి, బీజేపీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, మాజీ కౌన్సిలర్ ఆలె నాగరాజు అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని పట్టణ కేంద్రంలో బుధవారం శివాజీసేన యూత్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు దూడల భిక్షంగౌడ్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, రమేష్, కైరంకొండ అశోక్, నర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి, కడారి కల్పన, వెంకటేశం, సంపత్, రవి, పబ్బు శ్రీకాంత్, దాకోజి అజయ్ తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : ఛత్రపతి శివాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మోత్కూరులో..



రాజాపేటలో..

పద్మశాలి యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అమరేందర్



రామన్నపేట : పద్మశాలి సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన పున్న అమరేందర్‌ను నియమిస్తూ బుధవారం పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు గండగట్ల స్వామి, రాష్ట్రఅధ్యక్షుడు కమర్తపు మురళీ, యువజన విభాగం రాష్ట్రఅధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అమరేందర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

గోదావరి జలాలు అందజేస్తాం

మోత్కూరు : మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు గోదావరి జలాలు అందించడమే లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామే ల్ అన్నారు. ఆలేరు వద్ద బిక్కేరు వాగులోకి వస్తున్న గోదావరి జలాలను బుధవారం ఆయన పరిశీలించారు.

మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా అంజమ్మ

అడ్డగూడూరు : మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బొమ్మగాని అంజమ్మను కాంగ్రెస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా నియమిస్తూ బుధవారం రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు , జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ నియామకపత్రం అందజేశారు.

పోస్టర్ ఆవిష్కరణ

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామంలో సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్‌కు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ డివిజన్ కార్యదర్శి బేజాడీ కుమార్, కర్రె పాండరీ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాలకు చెందిన ఆశపోగు నర్సింహ బుధవా రం మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని మాజీ సర్పంచ్ బండి కృష్ణ సందర్శించి కుటుంబ స భ్యులకు రూ. 5వేలు అందజేశారు. ధరావత్ వెంకటేశ్‌నాయక్ రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.